



19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు 9


# పాలనపై పట్టు చిక్కేనా..?




★ మండలంలో అత్యధిక సర్పంచ్‌లు రాజకీయాలకు కొత్తే..

★ అధికశాతం మహిళా సర్పంచ్‌లే

★ భర్తలు, కొడుకులు చక్రం తిప్పే అవకాశం

**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :** నూతన పంచాయతీ పాలకమండళ్లు బాధ్యతలు చేపట్టాయి. అయితే గత రెండేళ్ల కాలంగా పంచాయతీలకు పాలకవర్గాలు లేక ప్రత్యేక అధికారులను నియమించడంతో వారు పంచాయతీలను సరిగా పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో సమస్యలు నెలకొని ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి కొత్త పాలకమండళ్లు కృషి చేయడం ఒకింత కత్తిమీద సాము లాంటిది. ఎందుకంటే మండలంలో దాదాపు అత్యధిక సర్పంచ్‌లు రాజకీయాలకు కొత్త వారే.. మొదటి సారి రిజర్వేషన్లు కలిసి రావడంతో ఎన్నికల్లో పోటీచేసి సర్పంచ్‌గా గెలుపొందారు. అలాంటి వారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారా అనేది .. ప్రశ్నగా మిగిలింది.

**మండలంలో మహిళా సర్పంచ్‌లు..**

మండలంలో 23 గ్రామపంచాయతీలలో 12 జిపిలలో కొత్త వారైనా మహిళా సర్పంచ్‌లే గెలిచారు. దీంతో ఆయా గ్రామంలో మహిళా సర్పంచ్‌ల కొడుకులు, భర్తలు గ్రామంలో పెత్తనం చెలాయించే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

### ప్రతీ సమస్య తెలుసు..

**అమ్మనబోల్ సంజీవ రెడ్డి, సర్పంచ్, లింగంపల్లి**



గత ఇరవై ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్నా. గ్రామంలో ఉన్న ప్రతీ సమస్య నాకు తెలుసు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ది చేసి చూపుతా. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా .



### గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

మానస వినయ్, సర్పంచ్, మంచాల

రాజకీయాలకు కొత్త అయినప్పటికీ పంచాయతీపై మా కుటుంబానికి పూర్తి అవగాహన ఉంది. పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకుల సహకారంతో వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ..పంచాయతీ అభివృద్దికి కృషి చేస్తా. ప్రధానంగా మౌలిక అవసరాలపై మొదటగా దృష్టి పెడతా.




## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలి

◆ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఉందనే విషయాన్నీ మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్చిపోయారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆమె జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యాయి. అనంతరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించి, అనంతరం వికారాబాద్ ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్, డయాలసిస్ సెంటర్, డయాగ్నస్టిక్స్ సెంటర్, బ్లడ్ బ్యాంకు లలో ఫ్రిడ్జ్, బ్లడ్ సేకరించటానికి అవసరమైన పరికరాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ వసతులు లేక పేషెంట్లు ప్రైవేటు ఆసుపత్రిలకి వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రజలు గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పూర్తి అయ్యాక వెంటనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చెయాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనుకున్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి అసలు ఈ ప్రాజెక్ట్ ఉంది అనే విషయాన్నే మర్చిపోయారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈ ప్రాజెక్ట్ పనులు వెంటనే పూర్తి చెయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ నాయకులు నాగేందర్ గౌడ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టాక్టర్లు పట్టివేత



**బషీరాబాద్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):** బషీరాబాద్ మండల పరిధిలో కాసింపూర్ గ్రామ శివారులో పోలీసులకు పట్టుబడ్డ అక్రమా ఇసుక ట్రాక్టర్లు వివరాలు ఇలా ఉన్నాయి బషీరాబాద్ మండలం పరిధిలోని రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ట్రాక్టర్లను రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు విధుల్లో ఉన్న ఇద్దరు పోలీస్ సిబ్బంది ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది.

# బడంగ్‌పేట్ ప్రజల విన్నపాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలకించాలి

◆ పాలకులకు విధి విధానాలపై అవగాహన ఉందా..?

◆ బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి

◆ కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలి


2 లో




# బడంగ్‌పేట్ ప్రజల విన్నపాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలకించాలి

- పాలకులకు విధి విధానాలపై అవగాహన ఉందా....?
- బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి
- కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలి



**బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) :** అధిక జనాభా, విశాల విస్తీర్ణం, అన్ని మౌలిక వసతులు కలిగిన బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మీర్‌పేట్ సర్కిల్... బాలాపూర్ చౌరస్తా వద్ద బడంగ్‌పేట్ ప్రత్యేక జోన్ డిమాండ్ చేస్తూ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...నడిబొడ్డు కేంద్రాన్ని పక్కనపెట్టడం అన్యాయం రాష్ట్రంలో నూతన డివిజన్ల ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో,బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. బడంగ్‌పేట్ నడిబొడ్డు కేంద్రంగా ఉండి అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయని, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలు కూడ ఉన్నాయని తెలిపారు.అలాంటి ప్రాంతాన్ని పక్కనపెట్టి, సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్‌కు కలపడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. 9 ప్రాంతాలకు బడంగ్‌పేట్ కేంద్ర బిందువు బడంగ్‌పేట్ కేంద్రంగా తుక్కుగూడ, ఆదిభట్ల, హస్తినాపురం, మీర్‌పేట్, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్, బాలాపూర్, జల్పల్లి తదితర దాదాపు తొమ్మిది ప్రాంతాలకు బడంగ్‌పేట్ అనుసంధాన కేంద్రంగా ఉందన్నారు. ప్రజల అవసరాలు, సౌకర్యాలు పరిగణలోకి తీసుకుంటే ప్రత్యేక జోన్ నిర్ణయం సహజమని చెప్పారు. రాజకీయ ఒత్తిడులు సరికాదు

ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయ ఒత్తిడులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనవుతోందని, ఎంఐఎం మెలుకువ రాజకీయాల కోసం విధి విధానాల్లో తేడాలు చూపించడం తగదని కోలన్ శంకర్ రెడ్డి విమర్శించారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ లాభాలకే పెద్దపీట వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

**వినతిపత్రాలు, నిరసనలు**

బడంగ్‌పేట్‌కు ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎంపీతో కలిసి బిజెపి నాయకులు, శ్రేణులు బీఎంసీ, ఎంఎంసీ సర్కిళ్ల పరిధిలో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించి సర్కిల్ డీసీ అధికారులకు వినతిపత్రాలు అందజేశామని వెల్లడించారు.

బడంగ్‌పేట్‌లోని కాంగ్రెస్ నాయకులు, అలాగే బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు ఈ అంశంపై పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతున్న బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించడం న్యాయసమ్మతమైన నిర్ణయమని స్పష్టం చేశారు.

**ఉద్యమానికి సిద్ధం**

ప్రజల విన్నపాలను వెంటనే పరిగణలోకి తీసుకొని బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి ప్రణాళిక ప్రారంభిస్తామని కోలన్ శంకర్ రెడ్డి హెచ్చరించారు.

# ఎక్స్‌పైరీ అయిన ఐస్‌క్రీమ్‌లను యథేచ్ఛగా గ్రామాల్లో విక్రయం..!






**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):** మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన ఐస్‌క్రీమ్‌లను యథేచ్ఛగా విక్రయిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఘన క్రీం లైన్స్ అనే కంపెనీకి చెందిన వారు ద్విచక్ర వాహనాల ద్వారా గ్రామాల్లో తిరుగుతూ, ఐస్‌క్రీమ్‌లపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను బ్లాక్ మార్కర్‌తో చెరిపివేసి అమ్ముతున్నారని లింగాపూర్ గ్రామంలో బట్టబయలైంది. అమాయక చిన్నపిల్లలను లక్ష్యంగా చేసుకుని ఎక్స్‌పైరీ అయిన ఐస్‌క్రీమ్‌లను విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్‌పైరీ అయిన ఐస్‌క్రీమ్‌ల వల్ల పిల్లల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆహార పదార్థాల్లో బ్యాక్టీరియా పెరిగి, వాటిని తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇకనైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి, సంబంధిత కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఆహార పదార్థాలను పిల్లలు తీసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వైబీఆర్ గార్డెన్స్‌లో కళ్యెం కాంతారెడ్డి మాతృమూర్తికి ఘన నివాళి



## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు: మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 26):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జీహెచ్‌ఎంసీ బాలాపూర్ డివిజన్‌లో గలవైబీఆర్ గార్డెన్స్లో నిర్వహించిన కళ్యెం కాంతారెడ్డి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, కళ్యెం ఎల్లారెడ్డి రెడ్డి, సంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్యెం విష్ణువర్ధన్ రెడ్డి, పన్నాల జార్జిరెడ్డి, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, గిరిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. సానుభూతి, సంఘీభావం వెల్లడి కార్యక్రమం అంతా శాంతియుతంగా, గౌరవప్రదమైన వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మృతుడి కుటుంబానికి నర్సంపల్లి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27):** మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె సాలయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు . ఈ మేరకు విషయం తెలుసుకున్న నర్సంపల్లి మాజీ సర్పంచ్ నేనావత్ హనుమాన్‌రాథోడ్ స్థానిక నాయకులతో కలిసి సాలయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మృతుడి కుటుంబీకులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సాలయ్య మృతి విచారకరమని, భవిష్యత్తులో కూడ ఆయన కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చెవ్వ యాదిరెడ్డి, చెవ్వ రామ్ రెడ్డి, నేనావత్ దశరథ్ నాయక్, నేనావత్ పాండు నాయక్, నేనావత్ పూరియా నాయక్, పోలే వెంకటయ్య, కడారి జంగయ్య యాదవ్, కామెల్ల కుమారస్వామి, కడారి మల్లేష్ యాదవ్, పోలే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డికి బాల్యమిత్రుల సత్కారం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): రాష్ట్రంలోనే తృతీయస్థాయి మెజార్టీతో గెలుపొందిన మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డిని శనివారం ఆమె బాల్యమిత్రులైన ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ మిత్రురాలు ఎనలేని ప్రజాభిమానంతో ఆర్కపల్లి సర్పంచ్ గా ఎన్నికవ్వడం ఆనందంగా వుందని భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి బాల్యమిత్రులు పగడాల శ్రీశైలం, శేఖర్‌గౌడ్, జగన్, చారీ, పార్వతీ, శిరీష, లక్ష్మీదేవి, సరిత, రాణి, షాహినాబేగం, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ▶▶ నందిగామ మండల మహిళాసమాఖ్య కార్యాలయంలో మహిళలకు నాటుకోళ్ళు- పెరటికోళ్ళ పంపిణీ

### ▶▶ ముఖ్య అతిధిగా హాజరై మహిళలకు కోళ్ళు పంపిణీ చేసిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలతో పాటు గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి వినూత్న పథకాలను సమర్ధవంతంగా అమలుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి పాటుపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు నందిగామ మండల మహిళా సమాఖ్య భవన ఆవరణలో శనివారం మహిళా సంఘాల సభ్యురాండ్లకు నాటుకోళ్ళు - పెరటికోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై మహిళా సంఘాల సభ్యురాండ్లకు ఒక్కొక్కరికి 20నాటుకోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు ఒక్కో కోడిని 110 రూపాయల చొప్పున 2200 రూపాయల లోన్ రూపంలో కోళ్ళు పంపిణీ చేస్తూ వారి ఆర్ధిక ఎదుగుదలకు ప్రభుత్వం చొరవచూపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల మహిళాసమాఖ్య ఏపిఎమ్ భగవంతు మాట్లాడుతూ మండలంలోని నందిగామతో పాటు మేకగూడ, చేగూర్, వీర్లపల్లి గ్రామాలలో మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు 2వేల నాటుకోళ్ళను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుమతి, గ్రామ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డుసభ్యులు సురేష్, ప్రవీణ్, మురళి, శివ, మమత, రాజేష్, సాయి, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి, గ్రామ సంఘం అధ్యక్షురాలు, సభ్యురాండ్లు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు తాగించాలి

**సర్పంచ్ దార కరుణశ్రీ కుమార్**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబరు 27):గొర్రెలు, మేకల కాపరులు జీవాలకు నట్టల నివారణ మందులు తాగించాలని సర్పంచ్ ధార కరుణ శ్రీ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని గూడూరు ముచ్చర్ల, ఆకులమైలారం,బేగరికంచగ్రామాల్లో లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు 3856,మేకలు 1343 మొత్తం 5104 జీవాలకు మందులు తాగించారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ దీప్తి,షాహిన్ షేక్,పశువైద్య సిబ్బంది,జీవాల కాపరులు,ఉప సర్పంచ్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు సన్మానం



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): కందుకూరు మండలంలోని కొత్తగూడ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్ రెడ్డి సన్మానించారు. శనివారం ఆయన వార్డు సభ్యులైన సౌడపు శేఖర్ గౌడ్, ఎండి అంజాద్, బొక్క దీక్షిత్ రెడ్డిలను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావిచెట్టు యాదయ్య నాయకులు లక్ష్మణ చారి బొక్క రాజశేఖర్ రెడ్డి మైసయ్య ఎండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

-సీతారాంపూర్ సర్పంచ్ తోపుగొండు పావనిచెన్నయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సీతారాంపూర్ సర్పంచ్ తోపుగొండు పావనిచెన్నయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో డా.పట్నం మహేందర్‌రెడ్డి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో వివిధ రోగాలకు సంబంధించి 314మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని, శిబిరంలో బీపీ, షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందించడం జరుగుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉచిత శిబిరం భరోసా కల్పిస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు శిబిరాలు ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో మణి చించెట్టి, సుధాకర్‌రెడ్డి, ఏకాంబరెడ్డి, డాక్టర్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, వి.క్రిష్ణ, ఆంజనేయులు, విజయలక్ష్మిరెడ్డి, శంకరమ్మ, కలమ్మ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## హైదర్ షాకోట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మండల పూజలు



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ శాంతినగర్ కాలనీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ లో రామలింగేశ్వర స్వామి లక్ష్మి గణపతి విగ్రహాలకు మండల పూజ కార్యక్రమాన్ని శనివారం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ సంతోష్ రాజిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ గణపతి రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేసి 41 రోజులు అయిన సందర్భంగా శనివారం అభిషేక హోమ కార్యక్రమాలని నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు రవికాంత్ రెడ్డి, సంగీతం దశరథ్ శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి శివ, రాజేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డప్ప, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికారబాద్ ఏఎస్పీకి సర్పంచ్ రమేష్‌నాయక్ ఘన సత్కారం...




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 27 ):మండల పరిధిలోని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వికారబాద్ అడిసనల్ ఎస్పీ రాములు నాయక్ ని గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. నిరుపేద కుంటుంబం నుంచి పోలీస్ ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయికి చేరిన రాములు నాయక్ గిరిజన జాతికి వన్నె తెచ్చారని, తమలాంటి యువతకు ఆదర్శంగా నిలిచారని సర్పంచ్ రమేష్‌నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో తమకు సలహాలు సూచనలు అందించాలని ఏఎస్పీ రాములు నాయక్‌ను కోరగా ఆయన స్పందిస్తూ యువత రాజకీయాల్లో రాణించాలని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నవీన్‌రెడ్డి, వార్డు సభ్యులు లింగం, బాధావత్ కిషన్ గురుప్వామి, గ్రాస్థులు నర్సింలునాయక్, రవినాయక్, రాజు, సత్యం, నర్సింలు, మల్లేష్, సోమ్లానాయక్, వంశీ, రాజు, అంబర్‌సింగ్, రాజు సోను, అజయ్, భాస్కర్, వెంకట్, చందూలాల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ సీనియర్ నేతలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను శనివారం కాంగ్రెస్ సీనియర్‌నేత, సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యదర్శి, గాన్గుమర్లతాండ ఉపసర్పంచ్ జర్పుల లక్పతినాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వం ద్వారా బిల్లులు పొందాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సిడబ్లుసి ప్రతేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డిల సహకారంతో కడ్తాల్ మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రఘు, నాయకులు పాండు నాయక్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి రానున్న ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(డి శం బర్:27): ఆదివారం నాడు ఉదయం మండల పరిధిలోని తూముపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ము ప్రారంభోత్సవ ము చెయ్యడానికి ఎమ్మెల్యే వస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. అనంతరం ఎల్కా గూడ గ్రామ సర్పంచ్ బందయ్య పూజా కార్యక్రమాల లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఉంటుందని రాజు తెలిపారు. ఈ కార్యక్ర మానికి మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎం పి టి సి లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- గచ్చిబౌలి నివాసంలో మర్యాదపూర్వక భేటీ - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి**

బాలాపూర్ , మేజర్ న్యూస్(డిసెంబర్ 26):గచ్చిబౌలి లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాసేవకు మరింత శక్తి లభించాలని ఆకాంక్షజన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేం. నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన సేవలు మరింత విస్తరించాలని కోరారు.



# ఘనంగా పట్నం అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి - భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**







షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు షాబాద్‌లోని ఆయన నివాసంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరై అవినాష్ రెడ్డిని ఆశీర్వదించారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన పట్నం అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆడంబరంగా జరిగాయి. తన తండ్రి రాజేందర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ గ్రామాల అభివృద్ధి, యువత అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అవినాష్ రెడ్డికి కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు బొకేలు అందించి, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం కార్యకర్తల మధ్య అవినాష్ రెడ్డి కేక్ కట్ చేశారు. . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, దర్శన్న గారి వెంకట్ రెడ్డి, వీసీ మహేందర్ రెడ్డి, చల్లా శేఖర్ రెడ్డి, దారెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దొళ్ళ ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే షాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ గౌడ్, షాబాద్ మాజీ జడ్పీటీసీ జడల లక్ష్మి రాజేందర్ గౌడ్,మాజీ ఎపిటిసి మధుకర్





రెడ్డి, నరసింహారెడ్డి పొన్న, బి ఆర్ యస్ సీనియర్ నాయకులు కొకుంట్ల రాజేందర్ రెడ్డి, ముక్రం ఖాన్ షాబాద్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. షాబాద్‌తో పాటు చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాద్‌నగర్, పరిగి నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27) : పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తల్లారం గ్రామంలో పంచాయతీ పాలకవర్గం, యువకులు శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని తెలిపారు. సర్పంచ్ కావలి లక్ష్మిప్రసన్నశేఖర్ మాట్లాడుతూ.... తల్లారం గ్రామ ప్రజలు తడిచెత్త, పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు. సీజనల్‌వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాభివృద్ధిలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అయ్యప్పమాలధారణ పరమ పవిత్రం

**★బండోనిగూడ మాజీ వార్డుసభ్యుడి నివాసంలో అయ్యప్ప పూజలో పాల్గొన్న బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్**



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనదని నందిగామ మండలం బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్ అన్నారు. సమాజంలో చెడును నియంత్రించి మంచిని పెంచే అయ్యప్పమాలధారణ చేపట్టే భక్తులకు, అయ్యప్ప దేవాలయానికి తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మండల పరిధిలోని బండోనిగూడ తాండకు చెందిన మాజీ వార్డుసభ్యులు మెగావత్ రవినాయక్ స్వగృహంలో శనివారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్, ఉపసర్పంచ్ మెగావత్ రాము హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పమాలధారణ భక్తులనుద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ భక్తిభావాలు పెంపొందించేందుకు మాలధారణ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప మాలధారణ భక్తులు, మాజీ వార్డుసభ్యులు, తాండనాయకులు పాల్గొన్నారు.

# అభాగ్యుల ఆకలి తీర్చుతున్న నవ యువకులు...

- రోడ్లపై ఆకలితో అలమటిస్తున్న వారి దీన స్థితికి చలించి
- పట్టెడు అన్నం పెట్టి దీనుల ఆపులు అవుతున్న అన్నతమ్ముళ్లు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 27 ):అయిన వారి ఆదరణ లేక రోడ్లపైనే చాలీచాలని కూడు గూడు గుడ్డలతో బ్రతుకు జీవుడా అంటూ జీవనం సాగిస్తున్న అభాగ్యుల దీన స్థితిని చూసి చలించిన ఆ అన్నతమ్ములు వారి ఆకలి దప్పికలను తీర్చేందుకు ముందుకు వచ్చారు. పట్టణానికి చెందిన వావిలాల చేతన్, లలిత్ కృష్ణలు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, గంజ్ ఆవరణలో తలదాచుకుంటున్న దీనులకు పట్టెడు అన్నం పెట్టి ఆప్తులు అవుతున్నారు. ఇంట్లోనే భోజనాన్ని తయారు చేసి ప్యాక్ చేసుకుని ద్విచక్రవాహనంపై పెట్టుకొని రోడ్లపై ఆకలితో అలమటిస్తున్న వారికి అందిస్తున్నారు. అన్నమో రామచంద్ర అంటున్న ఆర్థుల ఆకలి తీరుస్తున్న నవ యువకుల కృషిని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. చిన్న వయస్సులోనే సేవా గుణాన్ని అలవర్చుకొని ప్రజల లో పెట్టిన, ఉన్న దాంట్లో అభాగ్యుల ఆకలి తీర్చాలనే గొప్ప ఆలోచనలు నవ యువకులను తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అన్ని దానాల్లోకంటే అన్న దానం మిన్న అంటూ గొప్ప దాన గుణాన్ని అలవర్చుకొని ఆచరణలో పెట్టిన నవ యువకులను నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలంటూ దీవిస్తున్నారు. మునుముందు తాము చేపట్టిన చిన్న కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించేందుకు కృషి చేస్తామంటున్నారు చే తన్, లలిత్ కృష్ణ.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**★మైసిగండి గ్రామపంచాయతీలో త్రిఫేజ్ నిరంతర విద్యుత్‌కు ఏర్పాట్లు పరిశీలించిన సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండ పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ సర్పంచ్ జరావత్ ప్రేమజవహర్‌లాల్‌నాయక్ అన్నారు.మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో త్రీ ఫేజ్ నిరంతర విద్యుత్ ఉండేలా విద్యుత్ అధికారుల సహకారంతో పూర్తి ఏర్పాట్లుగావించినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈమేరకు మైసిగండి ఉప సర్పంచ్ హీరాసింగ్‌నాయక్, విద్యుత్‌శాఖ ఏడి బాలకృష్ణ, కడ్తాల్ మండల ఏఈ నరేందర్, సిబ్బంది వాలియానాయక్, నరేష్‌లతో కలిసి గ్రామంలో విద్యుత్ సమస్యలు తెలుసుకొని సర్పంచ్ ఆధ్వర్యంలో పరిష్కరించారు. అనంతరం సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవిల సహకారంతో మైసిగండి సమగ్రాభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం సమిష్టిగా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు తులసిరామ్‌నాయక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం కృషి

**★కడ్తాల్ జి.పి 14వ వార్డులో విద్యుత్, డ్రైనేజి సమస్యలను పరిష్కరించిన సర్పంచ్ భిక్షపతి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): కడ్తాల్ గ్రామపంచాయతీ 14వ వార్డులో గతకొంత కాలనీవాసులు విద్యుత్ సమస్యలతో పాటు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రాయికంటి భిక్షపతి శనివారం వార్డుసభ్యులు ముత్తి కృష్ణ, విద్యుత్‌శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బందితో కలిసి కాలనీని సందర్శించి విద్యుత్ సమస్యలతో పాటు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం శాయశక్తులా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవాల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ కీలకం

▶▶ తుర్కపల్లిలో మొదటి విడత మందుల పంపిణీ

▶▶ ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్



శామిర్పేట మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః తుర్కపల్లి గ్రామంలో శనివారం పశువుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మొదటి విడత నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ హాజరై జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గొల్లలు, కురుమలు తమ గొర్రెలు, మేకలకు సంవత్సరంలో నాలుగు సార్లు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు. సంవత్సరంలోని ప్రతి సీజన్‌కు అనుగుణంగా సరైన మందులను వినియోగిస్తే జీవాలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు మంచి దిగుబడి కూడా లభిస్తుందని తెలిపారు. నట్టల నివారణ కార్యక్రమం జీవాల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డా. బిక్య నాయక్, డా. భాస్కర్, డా. బసవరాజు, డా. జగదీశ్వరి పాల్గొన్నారు. అలాగే అటెండర్ మమ్మద్ కాజా హాజరయ్యారు. గ్రామ సొసైటీ జనరల్ సెక్రటరీ చీరల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు చీరల వెంకటేశం, జి. రాజు, జి. నర్సింలు, సిహెచ్ మల్లమ్మ, సిహెచ్ రేణుక, ఎం. నరసింహులు, కొండల్, కుమార్, వెంకటేష్, నవీన్, సిహెచ్ వైకుంఠం, సిహెచ్ ఇస్తారు, సిహెచ్ పాపయ్య, కుశలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణు ఘోషతో అన్నోజిగూడలో ఆధ్యాత్మిక వైభవం





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడలో శ్రీ అభయాంజనేయ షిరిడి సాయి అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మహాపడి పూజ, పంబ్బారట్టు ప్రత్యేక పూజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు నిత్య గణపతి హోమం, ఉదయం 9 గంటలకు పంబ్బారట్లు, సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప మహాపడి పూజ మరియు కలశాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ట్రస్టు బోర్డు సభ్యులు బాలగోని వెంకటేష్ గౌడ్, గురుస్వామి ఉదారి దర్శన్, నల్లవెల్లి విక్రమ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని భజన కీర్తనల నడుమ 18 పడి మెట్లను వెలిగించారు. ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ..స్వాముల శరణు ఘోషతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిందని తెలిపారు. గ్రామ ప్రజలపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు, అయ్యప్ప మాల ధరించిన స్వాములు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధమర్రిలో శ్రీ వెంకటేశ్వర స్వామి, విష్ణు శివాలయాల దర్శనం

★ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్



శామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 27)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్ధమర్రి గ్రామంలో శ్రీ అక్కన్న మాదన్న గారిచే నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ విష్ణు శివాలయాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కుటుంబ సమేతంగా శనివారం దర్శనం చేసుకున్నారు. నక్క ప్రభాకర్ గౌడ్ అల్లుడు డాక్టర్ శ్వేత శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం, ఆలయ ఛైర్మన్ ప్రసాద్, ఆలయ ధర్మకర్త బూడిద రవీందర్ గౌడ్, విష్ణు, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తునికి వెంకటేష్, శ్రవణ్ స్వామి, నర్సింహులు, రవి గౌడ్, జయల పాండు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి సీపీఐ అలుపెరగని పోరాటం

## పార్టీ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 27): పేదల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అలుపెరగని పోరాటాలు చేసిందని పార్టీ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం కొడంగల్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ 1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పేదల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కొడంగల్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి పార్టీని విస్తరిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ, అశోక్, శంకర్‌నాయక్, శ్యామప్ప, మల్కప్ప, నర్సిములు, ఆశమ్మ, శైలజ, కృష్ణ, చంద్రయ్య, రాములమ్మ, మహిబూబ్‌అలీ, వెంకటప్ప, గోవింద్, పాండ్యానాయక్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః గ్రామాభివృద్ధిలో పార్టీలకు అతీతంగా వార్డు సభ్యులు సహకరించాలని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ బొల్ల అరుణ, వార్డు సభ్యులు బొయిని కృష్ణయ్య,షర్ఫోద్దీన్, భాస్కర్, చెక్క సర్దార్ మియా, దండు బాల్ రాజు, కాకి పద్మమ్మ, నిర్మలమ్మ, బొయిని.మంజుల, గొల్ల హేమావతి, పాల్గొన్నారు.

# కీసర సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా వసంత




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి జోన్ పరిధిలోని కీసర సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా వసంత శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వసంత మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శక పాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందనతో పనిచేస్తామని, ఫిర్యాదులపై వేగవంతమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కీసర సర్కిల్‌ను శాంతియుతంగా, సురక్షితంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమన్వయంతో సమిష్టి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా బాధ్యతాయుత పాలన అందిస్తామని తెలిపారు.

# అజ్మీర్ షరీఫ్ ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 27): అజ్మీర్ షరీఫ్ ఉర్సు సందర్భంగా శనివారం కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్‌లో మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ అజ్మీర్ షరీఫ్ 814 ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలతో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు ఖీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ కరీం అష్రఫీ, ఆదిల్, సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, ఇసాక్‌పాష, మొహ్మద్ ఖాసీం, షాకీర్ ఖాద్రి, మొహ్మద్ రహీం, సిరాజుద్దీన్, వాహేద్ రజా, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ సర్కిల్ డీసీగా వాణి బాధ్యతలు స్వీకరణ



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 27): గ్రేటర్ హైదరాబాద్ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా వాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు నూతన డిప్యూటీ కమిషనర్ వాణి కి పుష్పగుచ్చాలని అందజేసి అభినందనలు తెలిపారు.

★ మైసమ్మగూడలో మూతలు లేకుండా మ్యాన్‌హోల్స్


మ్యాన్‌హోల్స్ తెరుచుకున్న దృశ్యం

# ఆదమరిస్తే అంతే సంగతి

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): గుండ్లపోచంపల్లి పరిధిలోని మైసమ్మగూడెం వార్డులో ప్రజల భద్రతను తీవ్ర ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులు నెలకొన్నాయి. పోచమ్మ గుడి వెనుక రహదారిలో పలు చోట్ల మ్యాన్‌హోల్స్ మూతలు లేకుండా నోళ్లు తెరిచి ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్లక్ష్యం వల్ల మ్యాన్‌హోల్స్ నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, అనేక ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ కప్పులు ధ్వంసమై ఉన్నప్పటికీ మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని వారు వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వెలుతురు లేకపోవడంతో, ఆ మార్గంలో వెళ్లే వారు మ్యాన్‌హోల్స్ తెరిచి ఉన్న విషయాన్ని గమనించలేక అందులో పడిపోతూ గాయాల పాలవుతున్నారని తెలిపారు. ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మ్యాన్‌హోల్స్‌కు మూతలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# హక్కుల సాధనకు కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు

## ★ జీఓ 252కు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముందు ధర్నా


కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు


జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):ప్రజలకు?ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెంబర్–252ను తక్షణమే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) మేడ్చల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా జర్నలిస్టులతో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాలకు చెందిన జర్నలిస్టు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులకు భంగం:ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ కార్డులపై కోత విధించే జీఓ –252 జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు. లోపభూయిష్టమైన ఈ జీవో వల్ల నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అనేకమంది జర్నలిస్టులు అక్రిడేషన్ కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,... డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు నిలిచిపోయే పరిస్థితి తలెత్తుతోందని పేర్కొన్నారు. రెండు కార్డుల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, గతంలో అమలులో ఉన్న జీఓ– 239ను యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.బస్ పాస్ మార్గ దర్శకాలు విడుదల చేయాలి: జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌లకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని నేతలు కోరారు. కొత్త జీఓ అమలుతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి హెచ్చరిక: ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర మాట్లాడుతూ,... జర్నలిస్టులపై పరిమితులు విధించే విధానాలను ప్రభుత్వం పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను బలహీనపరిస్తే దాని ప్రభావం సమాజంపైనే పడుతుందని పేర్కొంటూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రంః ధర్నా అనంతరం జర్నలిస్టుల సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అక్రిడేషన్ కార్డుల కోత విషయంలో మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని కోరగా, అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల అంశంపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిధిలోని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ విలేకరులు, జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, స్టాఫ్ రిపోర్టర్లు రామారావు,రవికిరన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, భరత్ కళ్యాణ్‌తో పాటు కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, కాప్రా, జవహర్‌నగర్, కీసర, షామీర్పేట్, అల్వాల్, మేడిపల్లి, ఉప్పల్ ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన నలుగురు యువకులు అరెస్ట్



## ▶▶ అదుపులోకి తీసుకున్న ఎస్ఓటీ పోలీసుల

## ▶▶ 400 గ్రాముల గంజాయి స్వాధీనం

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) : గదిలో గంజాయి సేవిస్తు గంజాయితో పట్టుబడిన నలుగురు యువకులను ఎన్.ఓ.టి పోలీసులు అదుపులోకి తీసుకన్న సంఘటన కందుకూరు పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బిహార్ రాష్ట్రం భగల్పూర్ జిల్లా వీల్వెంటి ప్రాంతానికి చెందిన వారు రోజువారీ కూలీలు వ్పనిచేస్తున్నారు. కాగా గత కొన్ని రోజులుగా అడ్డా కూలీలైన యువకులు గంజాయి సేవిస్తున్నట్లు స్థానికులు ఇచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు కందుకూరు మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి స్థానిక పోలీసులతో కలిసి దాడి నిర్వహించారు. పక్కా సమాచారంతో ఒక గదిలో ఉన్న నలుగురు గంజాయి సేవిచడంతో పాటు వారి వద్ద నిల్వ ఉన్న 400 గ్రాముల గంజాయి లభ్యంకాగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో అడ్డాకూలీలుగా ఉన్న మహ్మద్ చోటు (తండ్రి) జానీమ్, షేక్ రాజు (తండ్రి) అక్తర్, మహ్మద్ ఆలమ్ (తండ్రి) జాహంగీర్, మహ్మద్ లేహన్ (తండ్రి) తాజీమ్ లను పోలీసులు అదుపులో తీసుకున్నారు.ఎన్ డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# అభ్యర్థులు ఈనెల 29 లోగా ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈనెల 29 వ తేదీలోగా తమ ఎన్నికల ఖర్చుల వివరాలు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బరిలో నిలిచిన అభ్యర్థులు అందరూ ప్రొఫార్మ 1,2,3,4 లో వివరాలను నమోదు చేసి పంచాయతీ కార్యదర్శులు సహకారంతో కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ ఫైనల్ అయిన రోజు నుండి 45 రోజుల లోగా అనగా జనవరి 24 వరకు ఖర్చుల వివరాలు సమర్పించ కుంటే ఎన్నికైన వారి సభ్యత్వం ఎన్నికల కమిషన్ రద్దు చేస్తుందని ఆమె వివరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ విజయ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 27) : మండల పరిదిలోని బల్సులపల్లితాండా గ్రామ పంచాయతీకి చెందిన రామవత్ నర్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందాడు. నర్య మృతి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పాత్లావత్ విజయ దాసునాయక్ బాదిత కుటుంబాన్ని పరమార్శిచి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు నర్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకరాలని కోరారు. నర్య దహన సంస్కారాల ఖర్చుల నిమిత్త తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంసింగ్, రమేష్, నాయకులు కిషన్, దస్రు, మోహన్, బాలు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని పశువులను బంధించిన గ్రామస్తులు

మంచాల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): మండలంలోని బండలేమూరు గ్రామంలో పంటలను నాశనం చేస్తూ.. మనుషులపై దాడి చేస్తున్న గుర్తు తెలియని పశువులను గ్రామస్తులు శనివారం బందించారు. గుర్తు తెలియని పశువులుగత కొన్ని ఏళ్లుగా గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉంటూ.. రైతులు వేసిన పంటలను నాశనం చేస్తూ రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయని, అంతే కాకుండా రైతులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని అన్నారు.. పంటలను నాశనం చేస్తూ... రైతులపై దాడి చేస్తున్న పశువులను ఇక్కడి నుండి తరలించాలని జిల్లా అధికారులకు పలుమార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు ఎవ్వరూ స్పందించకపోవడంతో అటవీ గుర్తు తెలియని పశువులను గ్రామస్తులు శనివారం గ్రామపంచాయతీ ఆధీనంలో బందించారు. ?? దారి తప్పి వచ్చిన పశువులను గోశాలకు తరలిస్తాం : పంచాయతీ కార్యదర్శి గ్రామంలోకి దారి తప్పి వచ్చిన పశువులు రైతుల పంటలను నాశనం చేయడమే కాకుండా, రైతులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని,, ఆ పశువుల యజమానులు ఎవరైనా చుట్టు పక్కల గ్రామాలలో ఉంటే వాటిని రెండు, మూడు రోజులలో తీసుకొని వెళ్లాలని, లేని యెడల గోశాలకు తరలిస్తామని పంచాయతీ కార్యదర్శి పాండురంగారెడ్డి తెలిపారు.

# బీసీ న్యాయవాదుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం నూతన ఏడాది కాలమానిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య శనివారం ఆవిష్కరించారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గుంట శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదులు, బీసీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలోనే బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కేసు న్యాయస్థానాలకు రాగానే అగ్రకుల న్యాయమూర్తులు కేసును కొట్టేస్తున్నారని ఆవేదన చెందారు. బీసీలకు అడ్వకేట్ ల బలము ఉన్న , జడ్జిలు లేక నిచ్చేస్టులుగా చూడాల్సి వస్తుందని అన్నారు.

## మాడ్గులలో 7వ రోజుకు చేరిన సుంకిరెడ్డి ఉచిత కంటివైద్య శిబిరం





మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 27): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్హాల్లో ఐక్యతా ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరం శనివారం 7వ రోజుకు చేరింది. ఈ శిబిరానికి మాడ్గుల మండలంలోని గ్రామాలు, తాండాలతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకోగా శనివారంతో ఉచిత కంటి పరీక్షలు ముగియగా కంటి శుక్లాల సమస్యలు ఉన్నవారికి ఈనెల 29వరకు ఆపరేషన్లు కొనసాగుతాయని ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. శిబిరంలో భాగంగా గడిచిన మూడు రోజులుగా 81 మందికి కంటి శుక్లాలఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందని, వారం రోజులుగా కంటివైద్య శిబిరానికి 5200 మంది హాజరుకాగా 3,300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 2,200మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు అదేవిధంగా 172 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికచేసినట్లు అందులో 81 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తిచేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు జైపాల్రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, రఘు, లింగం, యాదయ్య, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్, వివిధ గ్రామాల ప్రజలు, శంకరా నేత్రాలయ వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిప్యూటీ కమిషనర్గా సుదాంష్ నియామకం

మేడ్చల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): జిహెచ్ఎంసీ మేడ్చల్ సర్కిల్ కు నూతన డిప్యూటీ కమిషనర్గా ఎన్. సుదాంష్ నియ మితులయ్యారు. శని వారం ఆయన అధికా రికంగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతోపాటు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చని ఆయన సూచించారు.

## స్థానిక ఎస్సైని కలిసిన మొరంగపల్లి సర్పంచ్



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): ఇటీవల బాధ్యతలు చేపట్టిన మొరంగపల్లి సర్పంచ్ సాయమ్మోల అరుణ బిచ్చయ్య మోమిన్పేట్ ఎస్ ఐ అరవింద్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతోసన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్రెడ్డి సోమవారం కృష్ణ గణేష్ నాయకులు పాండురంగ రెడ్డి కృష్ణ నరసింహులు పీజీ మల్లయ్య రాజు రామ్ రెడ్డి విజయ్ వార్డ్ సభ్యులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్లో క్రిస్మస్ వేడుకలు




కొడంగల్, మేజర్న్యూస్ (డిసెంబరు 27): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శాంటా క్లాజ్ డ్రస్సులతో, తెల్లని రంగు దుస్తులు ధరించి చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ విశిష్టత, జీసస్ జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సర్వమతాల్లో దేవుడు గొప్పవాడని, అందరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. విద్యతో పాటు సృజనాత్మతకకు కూడా ప్రాధాన్యం ఇవ్వడంతో విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణిస్తారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంకౌర్ యుద్ధ అమరులకు నివాళులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 27): ఘట్కేసర్ లో శనివారం చంకౌర్ యుద్ధ అమరులకు స్థానిక సిక్కులు నివాళులర్పించారు. ఈడబ్ల్యూఎస్ కాలనీ రాజ్ మార్ట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, నాయకులు నందం గణేష్ బాబు, ముల్లి జంగయ్య యాదవ్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, విప్పర్ల హనుమాన్, కందకట్ల పద్మా రెడ్డి, ధారాసింగ్ తదితరులు పాల్గొని ఏర్పాటు చేసిన అమరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు బాదంపాలు, అరటి పండ్లను పంపిణీ చేశారు.

## గంటి భానుమతి రచనలు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కథా సంపుటాలు 15/ నవలలు 16/ఇతరాలు 2 పుస్తకాలను విలువరించారు సీనియర్ రచయిత్రి గంటి భానుమతి.ఆమె సాహిత్యం బుక్ ఫెయిర్ లో రైటర్స్ స్టాల్లో అందుబాటులో ఉన్నాయి.2006-2025 లో ఈ పుస్తకాలు వచ్చాయి. ఎదురీత /చివరకు ఇలా జరిగిందేంటీ?-2 నవలలు/ నా యూరప్ వార్తా విశేషాలు పుస్తకాలు 2025 లో వచ్చాయని గంటి భానుమతి తెలిపారు. యువత రచన లోకి రావడం ఆనందమన్నారు.తెలుగు వర్ధిల్లుతుందని అన్నారు.

# విశిష్టమైన మాసం ధనుర్మాసం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : సంస్కార భారతి (తెలంగాణ), సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ (ప్రాచీన కళా కేంద్ర, చండీగఢ్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ సహకారంతో ధనుర్మాసోత్సవాలు కళ్యాణ్ యాంఫీ థియేటర్ లో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు సంకెపల్లి సుధాకర్ శర్మ పాల్గొని మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంకెపల్లి సుమలత, ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ కిరణ్మయి బోనాల , రిటైర్డ్ సీనియర్ సివిల్ ఇంజనీర్ కొమ్మరశెట్టి నరసింహారావు , సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ధనుర్మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధనుర్మాసం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పరంగా ఎంతో విశిష్టమైన మాసమని పేర్కొన్నారు. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించినప్పటి నుండి మకర రాశిలోకి ప్రవేశించే (సంక్రాంతి) వరకు ఉన్న కాలాన్ని ధనుర్మాసం అంటారని తెలిపారు. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పద్మ కళ్యాణ్ మాట్లాడుతూ.. వారం రోజులపాటు ధనుర్మాసోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముందు కేశవ చారి శిష్య బృందం కర్ణాటక సంగీతంతో పాటు నాట్య విశారద పి. మొహిదీన్ ఖాన్ (ప్రొద్దుటూరు) బృందం ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన రామచంద్ర పాశ్వాన్ ఐదు నెలల క్రితం తన భార్య సురేఖ దేవి, నలుగురు పిల్లలతో కలిసి జీవనోపాధి కోసం బీహార్ రాష్ట్రం నుండి హర్షగూడ గ్రామానికి వలస వచ్చి, ఒక పూల తోటలో పనిచేస్తూ, ఆ తోట ఆవరణలోనే ఒక గదిని ఏర్పాటు చేసుకొని అందులో నివసిస్తున్నారు. వారు ఇక్కడికి వచ్చి ఐదు నెలలు కావడంతో, అతని రెండవ కుమారుడు విక్కీ కుమార్(16) తాను తమ స్వగ్రామమైన బీహార్ కు వెళ్లి తిరిగి వస్తానని తండ్రితో చెప్పి, ఈనెల 20న ఉదయం 6 గంటలకు హర్షగూడ నుండి బయలుదేరాడు. అదే రోజు సుమారు 10:30 గంటలకు, విక్కీ కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి తాను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఉన్నానని తెలియజేశాడు. ఆ తర్వాత అతను రైలును కోల్పోయాడని చెప్పగా, అతని తండ్రి తిరిగి హర్షగూడకు రమ్మని చెప్పాడు. కానీ విక్కీ కుమార్ ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో రామచంద్ర పాశ్వాన్ తన కుమారుడి మొబైల్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉండడంతో, చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద తన కుమారుడి గురించి వెతికిన ప్రయోజనం లేకపోయింది. అయితే తన కుమారుడు బీహార్ కి కూడా వెళ్లలేదని, తన కుమారుడు తిరిగి వస్తాడని ఆశించి ఇన్ని రోజులు ఫిర్యాదు చేయలేదని, తన కుమారుడు బోజ్ పూరి, హిందీ భాషలు మాత్రమే మాట్లాడతాడని, ఇంటి నుండి బయలుదేరేటప్పుడు జీన్స్, నీలం రంగు చొక్కా ధరించాడని, రామచంద్ర పాశ్వాన్ శనివారం పహాడి షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.